






# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య.. ఆధునిక వసతులు.

పరిశ్రమల సహకారంతో పాఠశాలలకు నూతన భవనాలు..

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

ముత్తంగి డిఎన్ కాలనీలో రెండు కోట్ల 50 లక్షలు రూపాయలతో నిర్మించిన ఎంపిపిఎస్ పాఠశాల భవనం ప్రారంభం..

## అత్యంత నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని

# ప్రభుత్వం ప్రవేశపెట్టింది



ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించిన కలెక్టర్

దేవులపల్లి గ్రామ పరిసరాలను పరిశీలించి పరిసరాల పరిశుభ్రత ప్రజా ఆరోగ్య రక్షణ పై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కలెక్టర్ సుడిగాలి పర్యటనలో అధికారులకు దిశా నిర్దేశం

# యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు




విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ లో పోలీసు, శాఖల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ లు జెండా ఊపి ప్రారంభించారు . ఈ సందర్భంగా కలెక్టర్ ర్యాలీని నిర్దేశించి మాట్లాడారు .

# పనులలో అవకతవకలు జరుగలేదు

మండలంలో చేపట్టిన పనులు మస్టర్లలో చిన్నచిన్న పొరపాట్లు తప్ప అన్ని పనులు సవ్యంగానే జరిగాయని డిఆర్ డిఓ ఏపీడి రంగాచారి స్పష్టం చేశారు. మండల అభివృద్ధి పరిషత్ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరంకు గాను 4 కోట్ల 56 లక్షల64 వేల, 13 రూపాయలతో చేపట్టిన పనులపై 15 వ విడత సామాజిక తనిఖీ చేసిన నివేదిక ను బృందం సమర్పించగా గురువారం ఎంపీడీఓ రఫీకున్నిసా అధ్యక్షతన జరిగిన ప్రజావేదికలో పరిశీలించారు.



# మాదకద్రవ్యాలు వద్దు.. జీవితమే ముద్దు

**మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం**

**జూనియర్ సివిల్ జడ్జ్ ఏం.హేమలత**




నర్సాపూర్ (ప్రజాజ్యోతి) గంజాయి,గుట్కా,పాన్ పరాగ్, సిగరెట్ వంటి మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం అవుతాయని, మత్తు పదార్థాలు వద్దు.. జీవితమే ముద్దనీ నర్సాపూర్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ న్యాయమూర్తి హేమలత అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని బివి రాజు కళాశాలలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో న్యాయమూర్తి హేమలత పాల్గొని మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ అలవాటు వలన శారీరకంగా, మానసికంగా ఆరోగ్యాన్ని పాడు చేస్తుందని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. యువతి పురోగతికి భవిత బంగారు బాటలో పయనించుటకు జీవితానికి సార్థకత ఉండే విధంగా తల్లిదండ్రులు కన్న కలల్ని సౌఫల్యం చేసే విధంగా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి వాటి నిర్మూలనకు కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాలను నిర్మూలించి, మాదకద్రవ్యా రహిత సమాజంగా యువత తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలు విక్రయించి సొమ్ము చేసుకుందామని ఎవరైనా అమాయక యువకులు విద్యార్థులను ప్రలోభ పెడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సదస్సులో న్యాయవాదులు నర్సాపూర్ ఏఎస్ఐ సుదర్శన్ రాజ్, నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి శ్రీనివాస్ గౌడ్, స్వరూప రాణి.సీనియర్ న్యాయవాది శ్రీనివాస్, రాజు నాయక్,బి.వి.ఆర్.టి.ఐ అధ్యాపకులు మహేందర్, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఉద్యోగి కృష్ణమోహన్,లీగల్ సర్వీస్ సిబ్బంది పపాల్గొన్నారు

# సైబర్ క్రైమ్ నేరస్తుడి అరెస్ట్




**చేర్యాల,జూన్26(ప్రజాజ్యోతి):**తెలంగాణ రియల్ ఎస్టేట్ సంక్షేమ సంఘం అనే వాట్సాప్ గ్రూపును ప్రారభించి గ్రూపులో రియల్ ఎస్టేట్ వ్యాపారులను గ్రూపులో చేర్చి 25వేల రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకున్న వారికి లోన్లు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు చేర్యాల సిఐ ఎల్ శ్రీను,ఎస్ఐ నీరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా ఉరుగొండ మండలానికి చెందిన పిల్లెల శ్రీకాంత్ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు గ్రూపులో సభ్యత్వం తీసుకున్నవారికి లోన్లు ఇప్పిస్తానని చెప్పగా ఇది నిజమేనని నమ్మిన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం చిట్యాల గ్రామానికి చెందిన వ్యక్తి గ్రూపులో అడగగా సభ్యత్వ రుసుము కింద 25వేల రూపాయలు చెల్లించాలని శ్రీకాంత్ సదరు వ్యక్తికి తెలిపాడు. ఆ వ్యక్తి అది నిజమేనని నమ్మి అతనికి గూగుల్ పే ద్వారా రెండు విడతలుగా మొత్తం 25 వేల రూపాయలు పంపించాడు. డబ్బులు పంపించిన అనంతరం శ్రీకాంత్ ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో మోసపోయానని గ్రహించి చేర్యాల పోలీసులను ఆశ్రయించాడు.అనంతరం ఈ విషయం మీద సైబర్ క్రైమ్ కింద కేసు నమోదు చేసి, పరిశోధన చేసి శ్రీకాంత్ ను గురువారం రోజున పట్టుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు.

## ఆశావర్కర్లపై అక్రమ కేసులు నమోదు

## బీఆర్ఎస్ రాంబాబు

**హైదరాబాద్ :** డిమాండ్ల సాధన కోసం ఆశావర్కర్లు శాంతి యుతంగా నిరసన తెలిపిన ఆశావర్కర్ల పై పోలీసులు అక్రమ కేసులు పెట్టడాన్ని బిఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని ఇటీవల కోఠి డిఎంఈ వద్ద శాంతి యుతంగా నిరసన తెలిపిన వేలాది మంది ఆశవర్కర్లను పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేశారని తెలిపారు. పోలీసులు మహిళలని చూడకుండా అప్రజాస్వామికంగా ఈడ్చుకుంటూ వెళ్లారని... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అడగడం ఆశాల తప్ప అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీని నెరవేర్చకుండా ప్రశ్నించిన ఆశలపై రేవంత్ సర్కార్ కక్షపురితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఆశలపై అక్రమ కేసులు పెట్టి పోలీసుస్టేషన్ చుట్టూ తిప్పుతూ చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపిన ఆశలపై కేసులు పెట్టిన పోలీసులు ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వ పెద్దలపై కేసులు ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు తమ పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

## గవర్నమెంట్ స్కూళ్లలో పెరుగుతున్న

## విద్యార్థులు

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరుగుతున్న క్రమంలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన తరగతి గదులను నిర్మించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉన్నత ప్రమాణాలతో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలన్నారు. తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యా శాఖపై సీఎం రేవంత్ రెడ్డి ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. జిల్లాల్లో అదనపు కలెక్టర్లు వారంలో కనీసం 2 ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అందుకు అనుగుణంగా పాఠశాలల్లో వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు.పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, అనంతరం ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

## అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

మాదక ద్రవ్యాల నియంత్రణ ప్రతి పౌరుని బాధ్యత

తొగుట సీఐ లతీఫ్

రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి




**రాయపోల్.జూన్ 26 ప్రజా జ్యోతి.** మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల పై యువతకు విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని తొగుట సిఐ లతీఫ్ అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో హై స్కూల్ నుండి గ్రామపంచాయతీ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐ లతీఫ్ మాట్లాడుతూకళాశాలల్లో విద్యార్థులు, యువత డ్రగ్స్ బారిన పడకుండా డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాలను వారికి అవగాహన కలిగించాలని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రగ్స్ వినియోగం అరికట్టేందుకు పోలీస్,జిల్లా యంత్రాంగానికి సహకారం అందించాలని సిఐ లతీఫ్ అన్నారు. కేవలం అంతర్జాతీయ మాదకద్రవ్యదుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం రోజున మాత్రమే కాకుండా అనునిత్యం మాదకద్రవ్యాల వినియోగం పై నిఘా ఉంచి ఎటువంటి సమాచారం ఉన్నా పోలీస్ శాఖ కు తెలుపాలని అన్నారు. విద్యార్థులు,యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు.పోలీస్ శాఖ.ఎక్సైజ్ యంత్రాంగం వివిధ శాఖలు సమన్వయం తో మాదకద్రవ్యాల నియంత్రణ కు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాలలతో పాటు కలశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం,రవాణా పై ఎటువంటి సమాచారం తెలిసినా డయల్ 100, 1908 తో ఫ్రీ నంబర్ కు సమాచారం అందుంచాలని సిఐ లతీఫ్ కోరారు. డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు.అలగే డ్రగ్స్ నియంత్రణ పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీలోఎస్సై విక్కుర్తి రఘుపతి. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు. రాయపోల్ పోలీస్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు,యువత,అధికారులు,ఉద్యోగులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## టూవీలర్లకు టోల్ ఫీజు..

## క్లారిటీ ఇచ్చిన గడ్కరీ

జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాలకు కూడా టోల్ ఫీజు వసూలు చేయాలని కేంద్రం నిర్ణయించిదంటూ వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు.జులై 15 నుంచే అమల్లోకి తీసుకురానున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని స్పష్టంచేశారు.టూవీలర్లకు టోల్ వసూలు చేసే ఉద్దేశమేదీ లేదని పేర్కొన్నారు.కొన్ని మీడియా సంస్థలు ద్విచక్ర వాహనాలపై టోల్ పన్ను విధించడం గురించి తప్పుదారి పట్టించే వార్తలను వ్యాప్తి చేస్తున్నాయని తప్పుబట్టారు.టోల్ పన్నుపై పూర్తి మినహాయింపు కొనసాగుతుందని చెప్పారు.వాస్తవాలు తెలీకుండా తప్పుదారి పట్టించే వార్తలను వ్యాప్తి చేయడం సరికాదని పేర్కొన్నారు.ఎన్‌హెచ్ఏఐ

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య.. ఆధునిక వసతులు.





పరిశ్రమల సహకారంతో పాఠశాలలకు నూతన భవనాలు..

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

ముత్తంగి డివిన్ కాలనీలో రెండు కోట్ల 50 లక్షలు రూపాయలతో నిర్మించిన ఎంపిపిఎస్ పాఠశాల భవనం ప్రారంభం..

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతూ ఆధునికరించడంతోపాటు.. నాణ్యమైన విద్యను అందిస్తూ కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. విద్యారంగంలో చేపడుతున్న మార్పుల మూలంగా ప్రభుత్వ పాఠశాలలలో అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. నేటి తరం తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నెలకొని ఉన్న అభిప్రాయాన్ని మార్చుకోవాల్సిన పరిస్థితులు కల్పించామని తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి దత్తాత్రేయ నగర్ కాలనీలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో రెండు కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియా గా అధిక శాతం నిరుపేద మధ్య తరగతి విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. వారందరికీ కార్పొరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో ఆధునిక వసతులతో నూతన పాఠశాల భవనాలను నిర్మించడంతోపాటు పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.. నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు లో కేజీ నుండి పీజీ వరకు అన్ని వసతులతో ప్రభుత్వ విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చిత్తశుద్ధితో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఫలితాలు రాబట్టాలని కోరారు. నియోజకవర్గంలో నూతన పాఠశాలల భవనాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్న గ్లాండ్ ఫార్మ పరిశ్రమ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సి ఎస్ ఆర్ హెడ్ రఘురామన్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీలు స్వప్న శ్రీనివాస్, ప్రభాకర్, పిఏసిఎస్ చైర్మన్ లు పాండు, బిక్షపతి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, దశరథ రెడ్డి, ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, డిఈ సత్యనారాయణ, ఏఈ మౌనిక, నాయకులు మేరాజ్ ఖాన్, రామకృష్ణ, అంజాద్, ఆబేద్, పరిశ్రమ ప్రతినిధులు సుజాత, చైతన్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది

ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించిన కలెక్టర్

దేవులపల్లి గ్రామ పరిసరాలను పరిశీలించి పరిసరాల పరిశుభ్రత ప్రజా ఆరోగ్య రక్షణ పై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కలెక్టర్ సుడిగాలి పర్యటనలో అధికారులకు దిశా నిర్దేశం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 26** అత్యంత నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. కౌడిపల్లి మండలం దేవులపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పనులు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మోడల్ హౌస్ పరిశీలించిన కలెక్టర్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ చక్కగా నిర్మించారని, ఆ మోడల్ హౌస్ ను లబ్ధిదారులు సందర్శించాలని ఈ మోడల్ లోనే ఇంటి నిర్మాణం చేపట్టాలన్నారు. జిల్లావ్యాప్తంగా 9వేల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని ఇప్పటివరకు 3500 లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేపట్టారన్నారు. 400-500 ఎస్ ఎఫ్ టి మధ్యలోనే ఇండ్లు నిర్మాణం చేపట్టాలన్నారు ఈ పథకం అనేది అత్యంత నిరుపేదలకేనని గుర్తించాలన్నారు. మిగతా లబ్ధిదారులు త్వరితగతిన ముందుకు వచ్చి ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలన్నారు. ప్రభుత్వం అర్హులైన వారికే ఇందిరమ్మేళ్లు కేటాయించిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం దేవునిపల్లి గ్రామంలో పర్యటించి పరిస పరిసరాల పరిశుభ్రత వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని దోమల నివారణకు తీసుకుంటున్న చర్యలు తీరును పరిశీలించి , కలెక్టర్ స్వయంగా నీరు నిల్వ ఉండే గోళాలు, పాత టైర్లు, పరిశీలించి నీటిని పారబోశారు. ఈ వర్షాకాలం నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలను పకడ్బందీగా అమలు చేయాలనీ ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రతి మంగళ, శుక్రవారాలలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. రహదారులు,ఇంటి పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా వెంటవెంటనే తొలగించేలా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటిపరిసరాలలో కూలర్లు,నీటి తొట్టెలు, టైర్స్ వంటి వాటిలో నీరు నిలువకుండా శుభ్రం చేసుకోవాలని అన్నారు.పరిసరాల పరిశుభ్రత, అంటూ వ్యాధుల నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్న డ్రై డే కార్యక్రమాన్ని పంచాయతీ, వైద్య, మున్సిపల్ శాఖల అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల ఎంపీడీవో, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మాదకద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలి.

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

మండల విద్యాధికారి యాదగిరి

ప్రధానోపాధ్యాయులు సాంబయ్య



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 26** వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి యాదగిరి మాట్లాడుతూ గంజాయి ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల భవిష్యత్తు నాశనం అవుతుందని దీనిని అంతమొందించాలని, మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థితులు పొందాలని ఆయన తెలియజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులకు మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్తు నాశనం అవుతుందని, విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలని, మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు పొందాలని ఆయన అన్నారు. మాదకద్రవ్యాలు యువత జీవితాలు నాశనం చేస్తుందని, మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టడానికి బాధ్యత చేపట్టాలని, ఐసిడిఎస్ సూపర్ వైజర్ వరలక్ష్మి తెలిపారు. అనంతరం విద్యార్థులచేత మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి ఉపాధ్యాయులు మంగేశ్వరి, దేవలత, గౌసియా బేగం, దుర్గ, నాగమణి మరియు పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి, నర్సింహా రెడ్డి, చార్లెస్,జయసుధ శైలజ, అర్చన,నవనీత, సునీత, పద్మజ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చదువే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలి

– సీఐ రంగా కృష్ణ

యువత డ్రగ్స్ వలలో పడకూడదు



**తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 26** మాదకద్రవ్యాలు, డ్రగ్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని తూప్రాన్ సిఐ రంగా కృష్ణ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని తూప్రాన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని నేటి సమాజంలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్ కు అలవాటు పడిన యువత బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దు అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం సమాజాన్ని మానసిక, శారీరక, ఆర్థికంగా నాశనం చేస్తోందన్నారు. డ్రగ్స్ సమాజంలో అరాచకాలకు కారణమౌతుందన్నారు. దొంగతనాలు, హత్యలకు పాల్పడే పరిస్థితులు కలుగుతాయన్నారు. మాదక ద్రవ్యాల వాడకం వలన వారి మానసిక స్థితి పూర్తిగా చెడిపోతుందని, ఆత్మహత్యకు పాల్పడే ధోరణి వారిలో కలుగుతుందన్నారు.అలాగే, డ్రగ్స్ సరఫరా, వినియోగానికి సంబంధించి ఎవరికైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయునిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు సుంకరి కృష్ణ.**



**మెదక్ జూన్ 26: ( ప్రజాజ్యోతి )** కామారెడ్డి జిల్లాలోఉపాధ్యాయునిపై జరిగిన దాడి చాలా హేయమైందని .పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు సుంకరి కృష్ణ ఆరోపించారు. గురువారం అయన మాట్లాడుతూ విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావిస్తూ వారికి మంచి నడవడిక క్రమశిక్షణ నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. వాటిని కూడా నిర్వహించకుండా తల్లిదండ్రులు ఇలా ఉపాధ్యాయు లపై దాడి చేస్తే రేపటి తరం పిల్లల భవిష్యత్తు ఏమవుతుంది ఒకసారి ఆలోచించాలన్నారు. తల్లిదండ్రు లకు ఉపాధ్యాయుల వలన ఇబ్బంది అయితే పిల్లల ముందు కాకుండా పై అధికారులు ఉన్నారు. వారికి పిర్యాదు చేయొచ్చు లేదా ఉపాధ్యాయుని పిలిచి ఆఫీస్ లో మాట్లాడవచ్చు కానీ ఆ విధంగా చేయకుండా విద్యార్థుల ముందే ఉపాధ్యాయుల మీద దాడి చేస్తే రేపు విద్యార్థులు ఎలా తయారవుతారని ప్రశ్నించారు. తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులేదే మన ముగ్గురం రేపటి తరాన్ని తయారు చేయడంలో సమాన భాగస్వామ్యం వీరిలో ఎవరు ఫెయిల్ అయిన రేపటి తరం భవిష్యత్తు ఉండదన్నారు. కావున తల్లిదండ్రులారా ఆలోచించండి ఉపాధ్యాయులకు సహాయంగా నిలబడండి రేపటి భవిష్యత్తును అందంగా తయారు చేద్దాం. మీయొక్క భాగస్వామ్యం తోటి ఉపాధ్యాయ సమాజం రేపటి భవిష్యత్తును తయారు చేయడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు జరగకూడదని దాడి చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సుంకరి కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.

# పనులలో అవకతవకలు జరుగలేదు

**చిన్న పొరపాట్లకు 6322 రూ జరిమానా**

**ప్రజావేదిక లో**

**డిఆర్ డిఒ ఏపీడి రంగాచారి స్పష్టం**




**కొల్చారం జూన్ 26: ( ప్రజాజ్యోతి )** మండలంలో చేపట్టిన పనులు మస్టర్లలో చిన్నచిన్న పొరపాట్లు తప్ప అన్ని పనులు సవ్యంగానే జరిగాయని డిఆర్ డిఒ ఏపీడి రంగాచారి స్పష్టం చేశారు. మండల అభివృద్ధి పరిషత్ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరంకు గాను 4 కోట్ల 56 లక్షల64 వేల, 13 రూపాయలతో చేపట్టిన పనులపై 15 వ విడత సామాజిక తనిఖీ చేసిన నివేదిక ను బృందం సమర్పించగా గురువారం ఎంపీడీఓ రఫీకున్నిసా అధ్యక్షతన జరిగిన ప్రజావేదికలో పరిశీలించారు. హాజరైన ఏపీడి రంగాచారి మండలం లోని 21 పంచాయతీలలో అటవీ శాఖ, పంచాయత్ రాజ్, ఈ జి ఎస్ ద్వారా చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందం చేసిన ఆడిట్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పారదర్శకత ను,జవాబుదారీతనాన్ని పెంచడానికి సోషల్ ఆడిట్ ఉపయోగపడుతుందన్నారు. దీని ద్వారా పథకం పనులలో అవకతవకలను గుర్తించి, వాటిని సరిచేయడానికి అవకాశం ఉంటుంద న్నారు.సామాజిక తనిఖీ అనేది ప్రభుత్వ పథకాల అమలును ప్రజలుస్వయంగా పరిశీలించే ప్రక్రియ అన్నారు. క్షేత్ర సహాయకులు మస్టర్లలో వ్రాసే క్రమంలో దిద్దు బాటుకు పాల్పడడంతో సంబదిత ఫీల్డ్ అసిస్టెంట్ లకు 6322 రూపాయలు జరిమానా విధించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద, గ్రామ సభలు, సామాజిక తనిఖీ బృందాలు కలిసి పని చేసి, పథకం అమలు తీరును పరిశీలించగా పనుల నిర్వహణ, ఖర్చు, లబ్ధిదారుల వివరాలు మొదలైన వాటిని పరిశీలిస్తే. చిన్న చిన్న పొరపాట్లు తప్ప చేపట్టిన పనులలో అవకతవకలు జరుగలేదని ఏపిడి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ మైపాల్ రెడ్డి ఎంపీవో కృష్ణ వేణి, హెచ్ ఆర్ మేనేజర్ రాజేందర్ రెడ్డి, అంబుడ్స్ మెన్ శిరిగే ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శులు అంజయ్య, ప్రశాంత్,శ్రీదేవి, టెక్నీకల్ అసిస్టెంట్ లు సుధాకర్,సుదర్శన్, సువార్త, ఎస్ ఆర్పీ అశోక్,డిఆర్పీ బుదశరథం, రాజు రమేష్, మౌనిక ఆంజనేయులు, రేవతి, వంశీ, ఫీల్డ్ అసిస్టెంట్ లు ఆంజనేయులు, యాదుల్, సత్యనారాయణ, కవిత, యాదగిరి, మల్లేశం, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 26** డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండలంలోని కౌడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఐ రంజిత్ రెడ్డి అవగాహన కల్పించారు. డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ మత్తు పదార్థాలతో కలిగే అనర్థాల గురించి క్లుప్తంగా వివరించారు. అనంతరం విద్యార్థులచే గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండు ఆవరణలో విద్యార్థులు మానవ హారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు .ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై పోలీస్ సిబ్బంది ప్రధానోపాధ్యాయులు పద్మజ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ

**బిబిబిబికమ్యూనిటీ హెల్త్ సెంటర్లో మిగిలి ఉన్న మైనర్ వర్క్స్ త్వరితగతినపూర్తి చేయాలి**


**బిబిబిమెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్26** గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ కౌడిపల్లి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు .పీహెచ్ సీలోని హాజరు పట్టికను తెప్పించుకుని పరిశీలించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్లు ,అవుట్ పేషెంట్లు ఎంత మంది వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నాయని రోగులు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనాన్ని పరిశీలించి ఎలక్ట్రిసిటీ, టైల్స్, డోర్స్ విండోస్ మైనర్ వర్క్స్ త్వరిత గతిన పూర్తిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎంపీడీవో, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## స్థానిక పోరులో బిఆర్ఎస్ పార్టీ వైపే ప్రజలు

**బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఉప్పరి సాయికుమార్**



**అల్లాదుర్గం జూన్ 26 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని బి ఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఉప్పరి సాయికుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కొన్ని నెలలే అయినా ప్రజల విశ్వాసం కోల్పోయిందని ఆరోపించారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం కొనసాగించలేకపోతుందని, ఎన్నికల సమయంలో చేసిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చపోవడం ఈ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, రాజీవ్ యువ వికాస్, కళ్యాణ్ లక్ష్మి తులం బంగారం ,ఇస్తామని ప్రజలకు మాట ఇచ్చి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. అలాగే వంట గ్యాస్ లబ్ధిదారులకు రెండు నెలలే సబ్సిడీ అకౌంట్లో వేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు.కెసిఆర్ హయాంలో రైతులు, ప్రజలు సంతోషంగా ఉన్నారని, అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉంటూ పార్టీ కోసం కార్యకర్తలు నాయకులు పనిచేస్తే బిఆర్ఎస్ విజయం ఖాయమన్నారు. హామీలు అమలు చేయని ఈ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభివృద్ధి కృషి చేయాలని కోరారు.

# హరీష్ రావును విమర్శించే స్థాయి ఆవుల రాజిరెడ్డి కు లేదు.

ఏ హెూదాలో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నావు.

బీ ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్.

మాజీ సర్పంచులు, ఎంపీటీసీల ధ్వజ కౌడిపల్లి ప్రజాజ్యోతి జూన్26.తెలంగాణ రాష్ట్ర సాధన లో కీలకంగా వ్యవహరించి రాష్ట్రం సిద్ధించిన తర్వాత బంగారు తెలంగాణ సాధనలో అలుపెరుగని కృషి చేసి తెలంగాణ రాష్ట్రంలో తనకంటూ పేరున్న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును గురించి మాట్లాడే నైతిక హక్కు నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డికి లేదని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ధ్వజమెత్తారు. గురువారం మండల పరిధిలోని ధర్మసాగర్ గేటు వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సార రామా గౌడ్, మాజీ సర్పంచ్ దివ్య మహిపాల్ రెడ్డి, శ్యాంసుందర్ లు మాట్లాడుతూ... ఇటీవల నర్సాపూర్ మండలం ఓగ్రామం లో కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు గ్రామంలో నెలకొన్న సమస్యల పట్ల గ్రామస్తుల ఫిర్యాదు మేరకు సమస్యపై స్పందిస్తే కనీసం ఎందు గురించి హరీష్ రావు మాట్లాడాడు తెలవకుండా ఆవుల రాజిరెడ్డి హరీష్ రావును విమర్శించడం ఎంతవరకు సమంజసమన్నారు. కనీసం స్థాయిని మించి మాట్లాడుతున్న సోయి కూడా ఆవుల రాజిరెడ్డికి లేదని మండిపడ్డారు. హరీష్ రావును విమర్శించే స్థాయి ఆవుల రాజిరెడ్డికి లేదన్నారు.తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర సాధనలో తన వంతు పాత్ర పోషించి రాష్ట్రం సిద్ధించాక మంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మహా నాయకుడిని కనీసం ఇప్పటివరకు ఒక సర్పంచ్ పదవి నైనా చేపట్టని రాజిరెడ్డి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. రాజిరెడ్డి స్థాయిని మించి మాట్లాడితే చూస్తూ ఊరుకోమని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా ఓడిపోయిన అభ్యర్థి ఏ హెూదాలో ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్లో పెత్తనం చెల్లాయిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బంగారు తెలంగాణలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాభివృద్ధి ల కోసం ట్రాక్టర్ ప్రతి పంచాయతీ మంజూరు చేయిస్తే నేడు కనీసం



వాటిని డీజిల్ పోసి నడిపే స్తోమత ప్రభుత్వానికి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. అమలు కాని హామీలు గుప్పించి అడ్డదారిలో ప్రభుత్వం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని కేవలం ఫ్రీ బస్సు తప్ప ఏ ఒక్క పథకం పూర్తిస్థాయిలో అమలు కాలేదని దుయ్యబట్టారు. రైతు బీమా, 18 సంవత్సరాల అమ్మాయిలకు స్కూటీ కల్యాణ లక్ష్మికి తులం బంగారం,పెంచిన పింఛన్లు పూర్తిస్థాయిలో అమలు కానీ రైతు రుణమాఫీ అరకో రగా వేసే రైతు భరోసా ఇలా ఏ ఒక్క పథకాన్ని కూడా అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. సర్పంచుల బిల్లులు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం కాలం ఎల్లదీస్తుందన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులకు ఇప్పుడు జరగడం లేదా అని గుర్తు చేశారు. సర్పంచులకు చివరి దశలో బిల్లులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని లేకపోతే ఉద్యమాలు చేసిన బీ ఆర్ఎస్ పార్టీకి ఎలాంటి పోరాటాల కైనా సిద్ధమే అని గుర్తు చేశారు. వెంటనే ఆవుల రాజిరెడ్డి హరీష్ రావు ను అన్న మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అమర్ సింగ్,ఎంపీటీసీలు గుంజరి ప్రవీణ్ కుమార్, శివయ్య యాదవ్, క్యాడం జ్యోతి రాజు,మాజీ సర్పంచులు మహిపాల్ రెడ్డి,నాయి కోటి శ్యాంసుందర్రావు, కాంతారావు, సత్తయ్య సుధాకర్, తాటి నర్సింలు, మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన, మీ సేవా కేంద్రాల ద్వారా అందిన కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల విచారణ వేగవంతం చేయాలి

రేషన్ షాపులను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలి

పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష

.... పి. ప్రావీణ్య,జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి , జూన్ 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ధాన్య సేకరణ, సిఎంఆర్ డెలివరీ, రేషన్ పంపిణీ, కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు, పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , జిల్లా సివిల్ సప్లై శాఖ అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... 2023 24 రబీ సీజన్ కింద సిఎంఆర్ కింద బియ్యం పెట్టడం 94 శాతం లక్ష్యం పూర్తయ్యిందని, మిగిలిన 6 శాతం సిఎంఆర్ పూర్తి చేయాలని సివిల్ సప్లై అధికారులు తెలిపారు. తొమ్మిది మిల్లుల నుండి సరఫరా కా వలసిన సిఎంఆర్ తక్షణ మే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.. 2024-25 ఖరీఫ్ రబీ సీజన్లలో సిఎంఆర్ డెలివరీ లక్ష్యాలపై ప్రణాళికలు ముందుగానే వ్యూహాత్మక గా రూపొందించుకోవాలని, కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇప్పటివరకు రైతుల నుండి మొత్తం 1,47,290 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని ఈ సందర్భంగా సివిల్ సప్లై శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలోనే డబ్బులు వారి వారి బ్యాంకు కలలో జమాయినట్లు అధికారులు వివరించారు అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ విధానం ఎలా సాగుతున్నదీ అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి నాణ్యమైన బియ్యం అందించాలని అన్నారు. ప్రజా పాలన, మీ సేవా కేంద్రాల ద్వారా అందిన కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులపై విచారణ తక్షణమే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అసలైన లబ్ధిదారులకు ఆలస్యం లేకుండా కార్డులు జారీ చేయడం అత్యవసరం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీటీ సివిల్ సప్లై అధికారులు, రేషన్ షాపులను క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలనీ, నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న షాపులపై తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు సమయానికి అందేలా పర్యవేక్షణ మరింత మెరుగుపర్చాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు, విద్యాశాఖతో సమన్వయంతో గ్యాస్ కనెక్షన్ల కోసం అవసరమైన డాక్యుమెంటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. పిల్లలకు భద్రమైన వంటగదులు, అవసరమైన వంట గ్యాస్ కనెక్షన్లతో విద్యాసంస్థలు సమకూర్చుకోవడం కోసం, సివిల్ సప్లై శాఖ తనవంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. ఠ ఈ సమీక్ష సమావేశంలో జిల్లా సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ జిల్లా సివిల్ సప్లై అధికారిని, బాల సరోజ, సివిల్ సప్లై మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశం. ఆక్రమించిన మార్డి పెద్ద చెరువు సర్వేను నిర్వహిస్తున్న సర్వే అధికారులు...



**కల్హేర్. 26.జూన్. ప్రజా జ్యోతి** .. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్. లోని మార్డి గ్రామానికి చెందిన పెద్ద చెరువు . కబ్జాకు గురి అయిందని.సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ను కలిసి రైతులు వినతి పత్రం సమర్పించడం జరిగింది . వెంటనే సర్వే నిర్వహిస్తామని చెప్పిన కలెక్టర్ వెంటనే స్పందించి తప్పకుండా సర్వే నిర్వహించడం జరుగుతుందని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది . నేడు జిల్లా కలెక్టర్ మాట ఇచ్చిన ప్రకారం సర్వే నిర్వహిస్తున్న పనితీరుపై రైతుల హర్షం వ్యక్తం చేశారు అక్రమనకు గురి అయిన భూమిని ఎర్రజెండాలు పాతి స్థానిక రైతుల మరియు ప్రజా నాయకుల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరుగుతుంది. నారాయణఖేడ్ ఆర్ డి ఓ.. తహసిల్దార్ కల్హేర్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగిందని. నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించాలని రైతులు వేడుకుంటున్నారు

## డీ -అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానం

**లిఎన్జీవోలు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర అర్హత కలిగిన సంస్థ లకు అవకాశం**

**లిఈనెల 30 వరకు దరఖాస్తులకు అవకాశం**




**సంగారెడ్డి , జూన్ 26, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** జిల్లాలో డ్రగ్స్ వినియోగం తగ్గింపు కోసం ఎన్ ఎ పి డి డిఆర్ పథకంలో భాగంగా డి- అడిక్షన్ సెంటర్ ఏర్పాటు కోసం అర్హులైన ఎన్జీవోలు స్వచ్ఛంద సంస్థలు ఇతర సంస్థలు దరఖాస్తు చేసుకోవాలని డి ఆర్ ఓ పద్మజ రాణి ప్రకటనలో కోరారు. అర్హత కలిగిన స్వచ్ఛంద సంస్థలు ఈ అనుధాన్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వెబ్సైట్లో ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. డి అడిక్షన్ సెంటర్ ఏర్పాటు కోసం దరఖాస్తు చేసే సంస్థలకు దర్పన్ ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఉండాలన్నారు. లేకపోతే వారు దర్పన్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కనీసం మాదకద్రవ్యాల నిరోధకత డి - అడిక్షన్ రంగంలో కనీసం రెండు సంవత్సరాల అనుభవం ఉన్నవారు డి అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు దరఖాస్తు చేయడానికి అర్హులన్నారు. వివరాల కోసం అవేర్నెస్ వింగ్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు ను 8712661735 నంబర్ లో , డి ఈ పి డబ్ల్యుడి ఎస్సీ టీజీపీ సీనియర్ అసిస్టెంట్ వరప్రసాద్ ను 9885938488 లో సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలిపారు


# సీజనల్ వ్యాధులపై అవగాహన

మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి



**తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 26** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి అన్నారు. గురువారం సీజనల్ వ్యాధులపై తీసుకోవలసిన జాగ్రత్తలపై స్థానికులకు అవగాహన కల్పించారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో తడి పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహణ కల్పించారు. వర్ష కాలం దృష్ట్యా అంటు వ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని ప్లాస్టిక్ వాడడం వలన కలిగే అనర్థాల గూర్చి తెలిపారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో దోమల వల్ల డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వస్తాయన్నారు. దోమలను నివారిస్తే వ్యాధులు దరిచేరవని తెలిపారు. ప్రస్తుతం కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ఎవరికైనా చలిజ్వరం, తలపోటు, దగ్గు ఉంటే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

# మాదక ద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం




**సంగారెడ్డి , జూన్ 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :=** మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్ కార్యాలయం నుండి ఐ బి వరకు ఈ ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమన్నీ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లో అదుపు కలెక్టర్ చంద్రశేఖర్, అదనపు ఎస్పీ సంజీవ్ రావు,జిల్లా శాఖ అధికారులు లలిత కుమారి, డి ఇ ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు ,వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీవాసుల నీటి సమస్యను తీర్చిన మాజీ వార్డ్ మెంబర్



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 26:** శివ్వంపేట మండల కేంద్రంలోని12వ వార్డు కాలనీవాసులకు నీళ్లు సరిగ్గా రాక ఇబ్బందులు పడుతున్నారని గమనించిన మాజీ వార్డ్ మెంబర్ ఇసుగారి శ్రీనివాస్ తన సొంత నిధుల నుండి 20000 రూపాయలు తో కొత్త బోర్ మోటర్ బిగించారు,కాలనీవాసుల నీటి సమస్య ను తీర్చారు,ఇసుగారి శ్రీనివాస్ ఉదార స్వభావానికి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా,కాలనీ వాసులు అభినందించారు,ఆనందం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్, మైనార్టీ నాయకులు దావూద్ భాయ్, సీనియర్ రిపోర్టర్ రవి,వర్రె మల్లేష్, యువ నాయకులు ఇసుగారిఅరుణ్, కాలనీ వాసులు వజ్జ శ్రీను ఇసుగారి భూమేష్, భిక్షపతి, వెంకటేష్ , మధు కమలయ్య గారి వెంకటేష్, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, ఈసారపు రాజు గౌడ్, మెతుకు మల్లేష్, ఆంజనేయులు, ఆనందరావు, సోనూ ,మాస ఆంజనేయులు, సద్దం తదితరులు పాల్గొన్నారు

## యువత డ్రగ్స్ కి బానిస కావొద్దు

వెల్దుర్తి ఎస్ఐ రాజు



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 26** మానవాళి పట్ల మాదక ద్రవ్యాలు పెనుశాపంగా తయారయ్యాయని, సరదాగా థ్రిల్? కోసమని మొదలయ్యే ఈ మత్తుమందుల అలవాట్లు యువత పాలిట శాపంగా మారుతున్నాయి వెల్దుర్తి ఎస్ ఐ రాజు అన్నారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం వెల్దుర్తి పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి వెల్దుర్తి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వెల్దుర్తి ఎస్సై రాజు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను, విస్తృతంగా, ప్రచారం చేయాలని, మత్తు పదార్థాల, వినియోగం, రవాణాపై అప్రమత్తంగా, ఉంటూ వాటిని నిరోధించడానికి విద్యార్థులు, యువత, అలాగే గ్రామస్తుల, కృషి అవసరం అన్నారు. ఎవరికైనా ఇట్టి విషయం తెలిసిన వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, అలాగే మండల పోలీస్ శాఖ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## యువత డ్రగ్స్ కు బానిస కావొద్దు....

సిఐ రేణుక రెడ్డి...

విద్యార్థులు పోలీసులఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ర్యాలీ....

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిటీ




యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సి ఐ రేణుకా రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన పేట లో నిర్వహించిన కార్యక్రమంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ పోలీసు శాఖ విద్యాశాఖల ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలుర, బాలికలు కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి సి ఐ రేణుకా రెడ్డి మాట్లాడారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఎన్నో కుటుంబాలు కోలుకోలేని విధంగా విచ్ఛిన్నమయ్యాయి అన్నారు. మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత నిర్వీర్యం అవుతుందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని తగ్గించడం కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోలీసు విద్యాశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనార్థాలను విద్యార్థులకు, గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం, ఎస్ ఐ ప్రవీణ్ రెడ్డి , ఉపాధ్యాయులు, అంగన్వాడి సూపర్ వైజర్ లు , అంగన్వాడి టీచర్ లు పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.....

# యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు





పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్

మత్తు పదార్థాలు నిరోధక ర్యాలీ ని ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ

**సంగారెడ్డి , జూన్ 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ లో పోలీసు, శాఖల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ లు జెండా ఊపి ప్రారంభించారు . ఈ సందర్భంగా కలెక్టర్ ర్యాలీని నిర్దేశించి మాట్లాడారు . మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఎన్నో రకాల సమస్యలు మాదకద్రవ్యాల వాడకం , అమ్మకాల వ్యాప్తిని నిరోధిం చేందుకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు సామాజిక మాధ్యమాలతో పాటు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ అనేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల వాడకం, అమ్మకం పూర్తిగా లేకుండా చేయడం కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. చెడు వ్యసనాల బారిన పడి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని ఈ సందర్భంగా విద్యార్థులకు యువతకు సూచించారు. అంతరాష్ట్ర సరిహద్దు ,కీలక ప్రాంతాలలో చెక్ పోస్టులను పటిష్టం చేస్తున్నట్లు నిఘా విభాగాన్ని అప్రమత్తం చేసి మాదకద్రవ్యాల రవాణా అమ్మకాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీ కలెక్టరేట్ నుండి సంగారెడ్డి ఐ బి వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో లో అదుపు కలెక్టర్ చంద్రశేఖర్, అదనపు ఎస్పీ సంజీవ్ రావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు లలిత కుమారి, డి ఇ ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు ,వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

మాదకద్రవ్యాల నియంత్రణ ప్రతి పౌరుని బాధ్యత

తొగుట సిఐ లతీఫ్

రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి



**రాయపోల్ జూన్ 26 ప్రజా జ్యోతి** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రాయపోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించామని తొగుట సిఐ లతీఫ్ తెలిపారు. రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై యువతకు విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని తొగుట సిఐ లతీఫ్ అన్నారు గ్రామపంచాయతీ వద్ద డ్రగ్స్ నియంత్రణ పై ప్రతిజ్ఞ నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ విలువైన జీవితాలను కోల్పోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.నేర రహిత సమాజం గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా గంజాయి తీసుకున్న లేక విక్రయిస్తున్న వెంటనే టోల్ ఫ్రీ నెంబర్100 లేదా 1908 కు సమాచారం అందించాలని తమ వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. విద్యార్థులు యువత మాదక ద్రవ్యాల బారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సిఐ లతీఫ్ సూచించారు పోలీస్ శాఖ ఎక్సైజ్ యంత్రాంగం వివిధ శాఖలు సమన్వయంతో మాదక ద్రవ్యాల నియంత్రణకు అకడబంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై రఘుపతి జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు స్థానిక పోలీస్ సిబ్బంది విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత,,

పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 26:** శివ్వంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన కుల్ల లక్ష్మి కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న మరణించడం జరిగింది, గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న శివ్వంపేట మండలం పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వారి సొంత నిధుల నుండి బాధిత కుటుంబానికి నగదు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో కుల వెంకటేష్,కుల్ల సత్యం,కుల్ల రవి,బ్యాగరి నాగరాజ్,కుల్ల రవి,జంగారాయి శ్రీకాంత్,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు,

## హెచ్ బి టి తెలుగు పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం...

**జగదేవపూర్: జూన్ 26(ప్రజాజ్యోతి)జగదేవపూర్ మండల** కేంద్రంలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న హెచ్ బి టి తెలుగు పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కాట స్లీవరాజు తెలిపారు. అర్హత(ఎం.ఏ.బీఈడీ,టిపిటి, టెట్)కలిగిన అభ్యర్థులు ఈ నెల28వ తేదీ ఉదయం 10 గంటలకు అప్లికేషన్, ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆదర్శ పాఠశాలలో సంప్రదించగలరు.

## హుస్నాబాద్ లో పర్యటించిన కలెక్టర్ హైమావతి



**హుస్నాబాద్, జూన్ 26 (ప్రజా జ్యోతి):** జూన్ 27వ తేదీన హుస్నాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల పర్యటన నేపథ్యంలో నిర్వహించబోయే పలు అభివృద్ధి కార్యక్రమాల సంబంధించి ముందస్తు ఏర్పాటు పనులను గురువారం జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తోకలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 27వ తేదీన శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గం కేంద్రంలో రాష్ట్ర పలువురు మంత్రివర్యులు పర్యటనకు సంబంధించి నూతనంగా నిర్మించిన 50 పడకల మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఇదే ప్రాంగణంలో 250 పడకల ప్రభుత్వ వైద్యశాలకు శంకుస్థాపన చేస్తారు. కొత్తపల్లి - హుస్నాబాద్ వరకు ఉన్న రెండు వరుసల రహదారి ని 4 వరుసల రహదారిగా అభివృద్ధి పరుచుటకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం జరిగే పబ్లిక్ మీటింగ్ లో పాల్గొంటారనీ ఈ పర్యటనలకు సంబంధించి అధికారులు సిద్ధం చెయ్యాలని గట్టి బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రామ్మూర్తి, డిఎం అండ్ హెచ్వో పల్వాన్ కుమార్, డిసి హెచ్ఎస్ అన్నపూర్ణ, హాస్పిటల్స్ సూపరింటెంట్, ఆర్ అండ్ బి డిఈ, మున్సిపల్ కమిషనర్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన ద్వారానే టీబి నిర్మూలన

పిహెచ్ సి హెచ్ఈఓ స్వామి

సిద్దిపేట (ప్రజా జ్యోతి) అవగాహన ద్వారానే టిబి వ్యాధిని నివారించవచ్చని రాజగోపాల్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ ఇ ఓ స్వామి అన్నారు. గురువారం పాలమాకుల గ్రామంలో టీబీ ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రెండు వారాల మించి దగ్గు ఉన్నట్లయితే టీబి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మధుమేహం, హైపర్ టెన్షన్ పేషెంట్లకు ప్రభుత్వమే ఉచితంగా మందులు సరఫరా వెంటనే స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా పలువురికి బిపి షుగర్ పరీక్షలు చేశారు. అనుమానిత కేసులను గుర్తించి వారికి ఎక్స్ రే, తెమడా పరీక్షల కోసం 102 వాహనంలో సిద్దిపేట జిజిహెచ్ కు



తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ శ్రీనివాస్, టీబి యూనిట్ సూపర్వైజర్ రాజు, హెల్త్ అసిస్టెంట్లు మహేందర్ గౌడ్ లింగం గౌడ్, ఏఎన్ఎం జ్యోతి, ఆశ వర్కర్లు మన్నెమ్మ ,బాల్ లక్ష్మి, కవిత, రాధాకృష్ణ పాల్గొన్నారు

# పాఠశాలకు క్రీడ వస్తువులు అందజేసిన

-లయన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ అధ్యక్షులు మల్లేశం

**రాయపోల్ జూన్ 26 ప్రజా జ్యోతి** విద్యార్థులు జీవితంలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి, ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ఉపయోగకరమని లయన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ అధ్యక్షులు మల్లేశం అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటలు సమానంగా చూడాలన్నారు. శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలి, ఆరోగ్య పరిరక్షణకు ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడ సామాగ్రి అందజేసిన లయన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణిస్తే మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండటంతోపాటు



జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. చదువుకు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. నాగరాజు,లైన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ ఉపాధ్యక్షులు డా. కుమారస్వామి, కోశాధికారి డి.సత్యనారాయణ, జోన్ చైర్మన్ నేతి శ్రీనివాస్, గ్రామ క్రీడాకారులు నరేష్, శ్రీకాంత్, పరశురాములు, నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ బారిన పడకుండా యువతలో అవేర్నెస్ తీసుకురావాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**హుస్నాబాద్, జూన్ 26 (ప్రజా జ్యోతి):** డ్రగ్స్ బారిన పడి నేటి యువత జీవితాలను నాశనం చేసుకోకుండా వారి బ్రతుకులు మార్చేందుకు పెద్ద ఎత్తున అవేర్నెస్ తీసుకురావడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల, అక్రమ రవాణా నిర్మూలన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తోకలిసి ముఖ్య అతిథిగా



పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక నిరోధక దినోత్సవాన్ని 1987 లో ప్రారంభించుకోని, ప్రతి సంవత్సరం జూన్ 26న జరుపుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశానికి పట్టుకొమ్మలు యువత కాబట్టి డ్రగ్స్ బారిన పడకుండా వారిలో అవేర్నెస్ పెంచాలని ఈ కార్యక్రమాలను నిర్వహించారన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ రవాణా జరిగితే అలాంటి సమాచారాన్ని పోలీస్ అధికారులకు తెలియజేయాలని బాధ్యత అందరికీ ఉండాలన్నారు. యువత మాదక ద్రవ్యాలకు బానిసలవకుండా వారి జీవితాన్ని ఉన్నత మార్గంలో పయనించేలా చేసుకోవడం తోపాటు వారి స్నేహితులు, శ్రేయోభిలాషులు కూడా సన్మార్గంలో పయనించేలా చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో మాదకద్రవ్యాలకు లోనై ఇబ్బందులు పడకుండా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డ్రగ్ అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్, వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కే లింగమూర్తి, ఆర్డీవో రామ్మూర్తి, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్సై మహేష్ , పోలీస్ సిబ్బంది , రెవెన్యూ, పలు పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు బానిస కావద్దు

- ఎస్ఐ చంద్రమోహన్



**జగదేవపూర్: జూన్ 26(ప్రజాజ్యోతి)** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం మునిగడప గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ, నేడు చాలా మంది యువత సరదాగా మొదలుపెట్టి మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని, చిన్న వయసులోనే తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడటం, కొంతమంది మత్తు కోసం ఇంజక్షన్లు కూడా వాడుతున్న పరిస్థితి చాలా భయానకమని ఆయన అన్నారు. ఇటువంటి అలవాట్లను నిరోధించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చురుకైన పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు “%ఋఖఎ చీశ్‌శీ ఐఱటబఝం%” అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ఇన్స్పెక్టర్ బి. చంద్రమోహన్ గారు మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గూడూరు శ్రీ గురు పీఠంలో గురువారం రోజు ప్రత్యేక పూజలు....

శ్రీ గురు పీఠంలో అంజిరెడ్డి ప్రమీల దంపతులు అన్నదాన వితరణ



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 26:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో శ్రీ గురు పీఠంలో గురువారం 26 జూన్ ఆషాడ శుద్ధ పాడ్యమి రోజున శ్రీ దత్తాత్రే మహా స్వామి పరంపర గురువులకు శ్రీ షిరిడి సాయినాథ దేవాలయంలో జరిగే అభిషేక అష్టోత్తర అర్చన,మధ్యాహ్న హారతి శ్రీ గురు పీఠంలో దత్తాత్రేయ స్వామి శిరిడి సాయిబాబా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,హాజరై భక్తులకు చెంది గ్రామానికి చెందిన పుల్లగూర్ల అంజిరెడ్డి ప్రమీల దంపతులు అన్నదానం వితరణ నిర్వహించారు,పూజలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,గూడూరు మాజీ సర్పంచ్ స్వరాజ లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్,శివ్వంపేట మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,గంగాధర్,మంతూరి రమేష్ గౌడ్, సినియర్ రిపోర్టర్ బాసంపల్లి పోచా గౌడ్,కొడకంచి రవీందర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు భక్తులు ఉన్నారు,

# హుస్నాబాద్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

హుస్నాబాద్ కు విచ్చేయనున్న
రాష్ట్ర మంత్రులు
అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంను విజయవంతం చేయాలి
జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి



**హుస్నాబాద్, జూన్ 26 (ప్రజా జ్యోతి):** గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులుగా హుస్నాబాద్ అభివృద్ధికి సహకరించామని అదేవిధంగా ప్రస్తుతం హుస్నాబాద్ అభివృద్ధికి నిర్మాణాత్మక ప్రతిపక్ష హోదాలో బిఆర్ఎస్ తోపాటు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హుస్నాబాద్ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి చేస్తున్నారని తెలిపారు. దీనిలో భాగంగానే శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ తోపాటు రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు విచ్చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన 50 పడకల మాతా శిశువు ఆరోగ్య కేంద్రం, 250 పడకల ప్రభుత్వ వైద్యశాల, కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారిని నాలుగు వరుసల రహదారిగా అభివృద్ధి పరచుటకు (ప్యాకేజీ 2) పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించనున్న పబ్లిక్ మీటింగ్ లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఇటీవలే హుస్నాబాద్ కు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు తోపాటు ఈ విద్యా సంవత్సరం నుండి ప్రవేశాలకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. నాలుగు జిల్లాలకు కూడలిగా ఉన్న హుస్నాబాద్ ప్రాంతంను మంత్రి పొన్నం ప్రభాకర్ అన్ని రంగాలలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి ప్రాంత రైతులకు సాగునీరు అందిస్తామని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ భూ నిర్వాసితులకు న్యాయం చేస్తామని తెలిపారు. భూ నిర్వాసితుల సహకారంతో ప్రాజెక్టు కాలువల నిర్మాణం పూర్తి చేసి ప్రాజెక్టులో నీటిని నింపుతామని హామీ ఇచ్చారు. రానున్న రోజులలో హుస్నాబాద్ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ రవీందర్, కోమటి స్వర్ణలత సత్యనారాయణ, భూక్య సరోజన, కాంగ్రెస్ నాయకులు బూరుగు కృష్ణస్వామి, పెరమాండ్ల నర్సాగౌడ్, వెన్నె రాజు, మైదంశెట్టి వీరన్న, బొంగుని శ్రీనివాస్ గౌడ్, బొమ్మగాని రాజు గౌడ్, బోనగిరి రజిత, కమలమ్మ, సాగర్, శ్రీకాంత్, నగేష్, జైపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, బత్తుల రవి, యాదవ రెడ్డి, గడిపె బాలు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ భూమి జోలికి వస్తే బిజెపి పార్టీ ఉపాక్షించదు

గజ్వేల్ పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షులు
దేవులపల్లి మనోహర్ యాదవ్



**గజ్వేల్ జూన్ 26, ప్రజా జ్యోతి** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 338 స్థానిక శివాలయానికి సంబంధించిన భూమిని ప్రభుత్వం మాకు కేటాయించిందని గజ్వేల్ చెందిన కొందరు వ్యక్తులు భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని గజ్వేల్ ఆర్డిఓ, ఎమ్మార్వోలకు వినతి పత్రం అందించిన గజ్వేల్ బిజెపి నాయకులు..ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, బిజెపి నాయకులు నాగు ముదిరాజ్ లు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ రోడ్ లో గల సర్వే నంబర్ 338 స్థానిక శివాలయం దేవస్థానానికి సంబంధించిన భూమిని గత ప్రభుత్వం కొంతమేర ఆ భూమిలో ప్రస్తుతం ఐఓసి ప్రభుత్వ కార్యాలయాన్ని నిర్మించింది మిగిలిన భూమి ప్రస్తుతం ఆ కార్యాలయం వెనకాల ఖాళీగా ఉంది ఆ భూమిని మాకు నష్టపరిహారం కింద కేటాయించిందని గజ్వేల్ చెందిన కొందరు వ్యక్తులు భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారు దానిని కాపడాలి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలో గతంలో జరిగిన అభివృద్ధి సందర్భంగా చాలామంది భూములు నివాసాలలో కోల్పోయారు దానికి తగిన నష్ట పరిహార నగదు రూపంలో ఇవ్వడం జరిగింది ఎవరికి గాని భూమికి బదులు భూమి అని ఎక్కడ ఇవ్వలేదు కానీ ప్రస్తుతానికి కోర్టు పరిధిలో దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న కొన్ని కోట్లు విలువ చేసే దేవాలయ భూమిని మాకు ఇచ్చారని కొంతమంది కాగితాలు చూపించి కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారు అని భారతీయ జనతా పార్టీ దృష్టికి రావడంతోనే భూమిని కాపాడాలి అని డిమాండ్ చేస్తున్నాం గతంలో ప్రభుత్వం మారగానే కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడిందని తెలియగానే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పోరాటానికి దిగుతామని తెలియజేయగానే వెనుకడుగు వేయడం జరిగింది ఇప్పుడు కూడా భారతీయ జనతా పార్టీ దేవాదాయ భూమి పరిరక్షణ కోసం ఎట్టి పరిస్థితుల్లో వెనుకడుగు వేయదని తెలియజేస్తున్నాం ప్రైవేట్ వ్యక్తులకు ఎటువంటి కేటాయింపులు చేసిన గజ్వేల్ ప్రజలందరినీ హిందువులందరినీ ఏకం చేసి పోరాటం చేస్తామని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో గజ్వేల్ బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల మధుసూదన్, మన్నే శశిధర్ రెడ్డి, నత్తి శివకుమార్, సిల్వేరు జనార్ధన్ , చేప్యాల వెంకట్ రెడ్డి, నాగు ముదిరాజ్, భాస్కర్ రెడ్డి, పెండ్యాల శ్రీనివాస్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ కుమార్, మాద్దూరి నరసింహా ముదిరాజ్, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శులు బార్ అరవింద్, ఇప్పా స్వామి, గజ్వేల్ పట్టణ కోశాధికారి హరి కుమార్, శక్తి కేంద్ర సహ ప్రముఖ్ బాల రాజు, బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు కాల్ల సాయి కుమార్, గడియారం రాజేశ్వర్ చారి, ఎలేశ్వరం ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థులు నడుం బిగించాలి.

ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంగారెడ్డి రీజినల్ అధ్యక్షులు కొంక రాజేశ్వర్.



**అల్లాదుర్గం జూన్ 26 ( ప్రజాజ్యోతి)** మాదకద్రవ్యాల నిర్మూలనలకు విద్యార్థులు.. చిన్ననాటి నుండే నడుం బిగించాలని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంగారెడ్డి రీజినల్ అధ్యక్షులు కొంక రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డిలు అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్, గడి పెద్దాపూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత భావిభారత పౌరులని, మాదకద్రవ్యాలకు యువత బానిసలు కాకూడదని, దీనికి ఆకర్షితులు అయితే దేశ భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. డ్రగ్స్ ,గంజాయి, గుట్కా, సిగరెట్, తదితర చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని, మంచి సంస్కారం, జ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, పై ఆసక్తి పెంచుకోవాలన్నారు. తల్లిదండ్రులను ,గురువులను గౌరవిస్తూ విద్యార్థులు మంచి నడవడితో ఉంటే ఉన్నత స్థానంలో ఉంటారని పేర్కొన్నారు. మానక ద్రవ్యాల వినియోగం వల్ల కుటుంబంలో జరిగిన నష్టాలు, అనర్థాలు, విద్యార్థులకు వివరించారు. కుటుంబ స్థాయిలోనే వీటిని వ్యతిరేకిస్తే కుటుంబాన్ని రక్షించుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ కోశాధికారి లావణ్య, కోఆర్డినేటర్ దేవల్ల రమేష్, ప్రధానోపాధ్యాయులు రమేష్, డాక్టర్ అశ్విని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి

అదుపులో ఐదుగురు వ్యక్తులు
జిల్లా ఎస్పీ డి. వి.శ్రీనివాస రావు



**మెదక్ జూన్ 26: ( ప్రజాజ్యోతి )** జిల్లా ఎస్పీ డి. వి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు గురువారం టాస్క్ ఫోర్స్ సిఐ డి. రాజా రెడ్డి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది పీసీ లు నాగరాజు, దత్తు, చిట్టీ బాబు, ప్రశాంత్, ఆంజనేయులు పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు.మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న 5 గురు వ్యక్తులను మరియు 5 మొబైల్స్, 8765/- రూపాయల నగదును, స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం మెదక్ టౌన్ సిఐ కి అప్పగించమన్నారు.